పవర్‌లిఫ్టింగ్ విజేతలకు సత్కారం

పవర్‌లిఫ్టింగ్ విజేతలను సత్కరిస్తున్న ఎంపీ వద్దిరాజు

ఖమ్మం, మే 12 : పవర్ లిఫ్టింగ్ చాంపియన్స్ పోటీల్లో విజేతలైన బోయిన కార్తీక్, రాపర్తి రాజా, పవన్ రిషి, పాన్విత్‌ను రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవి చంద్ర సోమవారం అభినందించారు. హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన రాష్ట్ర ఎక్విప్పెడ్ పవర్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ –2025 పోటీలో 120 కిలోల సీనియర్స్ విభాగంలో ఖమ్మం నగరానికి చెందిన బోయిన కార్తీక్ ప్రథమ బహుమతి, బెంచ్‌ప్రెస్ పోటీలో ద్వితీయ బహుమతి గెలుచుకొని జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జూనియర్స్ 120 కిలోల విభాగంలో జీ.పవన్ రిషి ద్వితీయ, బెంచ్‌ప్రెస్ పోటీలో ప్రథమ బహుమతి అందుకున్నారు. బెంచ్‌ప్రెస్ ఖమ్మంజిల్లా చాంపియన్‌షిప్‌ను రాపర్తి రాజా, పవర్‌లిఫ్టింగ్ సబ్ జూనియర్ పోటీల్లో ఆర్.పాన్విత్ ప్రథమ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా ఆదివారం ఎంపీ రవిచంద్రను వారు కలువగా శాలువాలతో సత్కరించారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ ఆశీస్సులు అందజేశారు.

ఎప్‌సెట్ ర్యాంకర్‌కు వద్దిరాజు అభినందన

అభిప్రాయ్‌ను సత్కరిస్తున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

ఖమ్మం, మే 12: టీజీ ఎప్‌సెట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 2,300వ ర్యాంకు సాధించిన ఆకుతోట అభిప్రాయ్‌ని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అభినందించారు. హైదరాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో సోమవారం సదరు విద్యార్థికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వద్దిరాజు మాట్లాడుతూ.. ఇష్టపడి చదివే విద్యార్థులు భవిష్యత్ లో మంచి ఫలితాలు సాధిస్తారని అన్నారు. సీనియర్ జర్నలిస్టు ఆకుతోట ఆదినారాయణ – బ్రౌన్స్ కాలేజీ లెక్చరర్ అరుణకుమారి దంపతుల కుమారుడే ఈ అభిప్రాయ్. అలాగే, స్టేట్ ర్యాంకు సాధించిన తమ విద్యార్థి అభిప్రాయ్‌ను హార్వెస్ట్ విద్యాసంస్థల ప్రిన్సిపాల్ ఆర్.పార్వతిరెడ్డి, అధ్యాపకులు కూడా అభినందించారు.

ఫార్మసీ ఆఫీసర్లకు ఓరియంటేషన్

ఫార్మసీ ఆఫీసర్లతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో డాక్టర్ కళావతిబాయి

ఖమ్మం సిటీ, మే 12 : జిల్లాలోని పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీ, పీపీ యూనిట్స్, ఏరియా హాస్పిటల్స్, జిల్లా వైద్యారోగ్యశాఖ సెంట్రల్ స్టోర్స్ ఫార్మసీ ఆఫీసర్లకు సోమవారం ఐడీవోసీలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఓరియంటేషన్, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డీఎంహెచ్‌వో డాక్టర్ కళావతిబాయి మాట్లాడుతూ ఫార్మసీ ఆఫీసర్లు ఆన్‌లైన్ ఎఫ్‌పీఎల్‌ఎంఐఎస్ పోర్టల్‌లో కుటుంబ నియంత్రణకు తాత్కాలిక పద్ధతుల్లో వాడుతున్న వస్తువులు, ఐయూడీలు, నోటిమాత్రలు, కండోమ్‌లు, అంతర ఇంజెక్షన్ల స్టాక్‌ను తప్పనిసరిగా చూపించాలని ఆదేశించారు. ప్రజల సుఖమయ జీవితానికి సరైన సేవలు అందించి వారి ఆరోగ్యంతోపాటు కాన్పు కాన్పుకు మధ్య ఎడం పాటించేలా మంచి ఫలితాలను రాబట్టాలని చెప్పారు. అదేవిధంగా సంబంధిత రికార్డులు కచ్చితంగా నిర్వహించాలన్నారు. ఆన్‌లైన్ ఎఫ్‌పీ– ఎల్‌ఎంఐఎస్ పోర్టల్‌లోని డేటాతో డ్రువీకరించబడేలా సరిచూసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో స్టాటిస్టికల్ ఆఫీసర్ నవీన్, డెమో సుబ్రహ్మణ్యం, ఫార్మసీ సినియర్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

పెద్దాసుపత్రిలో నర్సింగ్ దినోత్సవం

నర్సింగ్ సిబ్బందిని సన్మానిస్తున్న వైద్యాధికారులు

ఖమ్మం సిటీ, మే 12 : ఖమ్మం జిల్లా ప్రభుత్వాసుపత్రిలో సోమవారం అంతర్జాతీయ నర్సింగ్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గవర్నమెంట్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరరావు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్ కిరణ్‌కుమార్, ముఖ్యఅతిథులుగా హాజరై ప్రసంగించారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు ఏవైనా సరే నర్సింగ్ స్టాఫ్ లేకపోతే ప్రజలకు సరైన వైద్యసేవలు అందించలేమన్నారు. రేయింబవళ్లు వారు చేస్తున్న సేవలు ఎన్నటికీ వెలకట్టలేవని వ్యాక్యానించారు. ఖమ్మం ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్న నర్సులకు ఏ విధమైన సమస్య ఉత్పన్నమైనా తామంతా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఉత్తమ సేవలు అందిస్తున్న పలువురు నర్సింగ్ సిబ్బందిని శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆర్ఎంవోలు డాక్టర్ బీ రాంబాబు, డాక్టర్ వినయ్ రాథోడ్, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్–1 శాంతకుమారి, గ్రేడ్–2 ఇందిరమ్మ, రత్నకుమారి, లక్ష్మి, మేరీ, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

అమెరికా జోక్యాన్ని ఖండిస్తున్నాం: మాస్‌లైన్

ఖమ్మం, మే 12: ఇండియా, పాకిస్థాన్‌ల కాల్పుల విరమణ ప్రకటనను తమ పార్టీ స్వాగతిస్తోందని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ కేంద్ర కమిటీ జనరల్ సెక్రటరీ ప్రదీప్ సింఘా రాకూర్, సహాయ కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. ఇది రెండు దేశాల సామాన్య ప్రజల ఉమ్మడి ఆకాంక్ష అని పేర్కొన్నారు. కానీ భారత్, పాకిస్థాన్‌ల ద్వైపాక్షిక సమస్యలో అమెరికా జోక్యాన్ని తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు. ఈ మేరకు సోమవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. రెండు పొరుగు దేశాల మధ్య శాశ్వత శాంతియుత ద్వైపాక్షిక సంబంధాల కోసం, కశ్మీర్ సహా పేరుకుపోయిన ఇతర సమస్యల పరిష్కారం కోసం విదేశీ జోక్యం లేకుండా అర్థవంతమైన రాజకీయ సంభాషణలు ప్రారంభించడం చాలా అవసరమని అన్నారు.

అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

ఖమ్మం రూరల్, మే 12: అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేయాలని బీఆర్ఎస్ నాయకుడు దామల రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ డి విజన్ కార్యాలయంలో నా యకులతో కలిసి విలేకరుల తో మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం డివిజన్‌లో 1300మంది దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు వారి పార్టీకి సంబంధించిన వారికి మాత్రమే మంజూరు చేశారని ఆరోపించారు. అధికారులు మరోమారు క్షేత్రస్థాయి పర్యటించి అర్హులను గుర్తించి న్యాయం చేయాలన్నారు. మున్నేటి వరదలకు ఇండ్లు కొట్టుకపోయిన బాధితులకు తొలిజాబితాలో అవకాశం కల్పించాలన్నారు. సమావేశంలో నాయకులు నెల్లూరు మధుబాబు, వెంకటేశ్వర్లు, కొట్టె విజయ, మద్దెల ఉపేందర్, కరుణాకర్, భిక్షం పాల్గొన్నారు.

100 కే.వీ. ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

తల్లాడ, మే 12: వేసవిలో ఓల్టేజీ సమస్య తలెత్తకుండా తల్లాడ గ్రామంలో సోమవారం నూతనంగా 100 కేవీ. ట్రాన్స్‌పార్మర్‌ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఎస్ఈ ఇ.శ్రీనివాసచారి, డీఈ ఎల్.రాములు, ఏడీఈ సతీశ్, ఎంఆర్‌టీ డీఈ భద్రు పవర్, తల్లాడ ఏఈ రాయల ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

పదిసార్లు విన్నవించుకున్నా..పట్టించుకోరా?

ఎంతలా మొరపెట్టుకన్నా సమస్యలు పరిష్కారం కావడం లేదు

తిరుమలాయపాలెంలో మంత్రి పొంగులేటికి సీపీఎం నేతల ప్రశ్నలు

తిరుమలాయపాలెంలో సమస్యలపై మంత్రి పొంగులేటిని ప్రశ్నిస్తున్న సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను

తిరుమలాయపాలెం, మే 12: 'పదిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోరా? ఎంతలా మొర పెట్టుకున్నా సమస్యలు పరిష్కారం కావడం లేదెందుకు?' అంటూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని సీపీఎం నేతలు ప్రశ్నించారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు మంత్రి పొంగులేటి సోమవారం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను సహా పలువురు సీపీఎం నాయకులు కలిసి మంత్రి వద్దకు వచ్చారు. తిరుమలాయపాలెంలో నెలకొన్న సమస్యలను మరోసారి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మండల కేంద్రంలో ప్రజలకు మరుగుదొడ్లు, బస్టాండ్ సెంటర్లో షాపింగ్ కాంప్లెక్స్‌లు నిర్మించాలని, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుచేయాలని కోరారు. అయితే, ఇవే సమస్యలపై ఇప్పటికి పదిసార్లు వినతిపత్రాలు సమర్పించినా ఎందుకు పట్టించుకోవడంలేదంటూ నేరుగా మంత్రినే ప్రశ్నించారు. ఇప్పటికైనా చొరవ తీసుకొని వెంటనే సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తిచేశారు. అలాగే, నిరుపేదలకు, అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాలేదని, ఇందిరమ్మ కమిటీల బాధ్యులు పేదల పట్ల పక్షపాతవైఖరిని ప్రదర్శించారని ఆరోపిస్తూ మంత్రికి ఫిర్యాదు చేశారు. మండలంలోని మరికొన్ని సమస్యలను కూడా పరిష్కరించాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం సమర్పించారు.

కల్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కులను పంపిణీ

తిరుమలాయపాలెం, మే 12: కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం మండలంలోని గోపాయిగూడెంలో పాఠశాల భవన నిర్మాణానికి, ఎర్రగడ్డ, తిమ్మక్కపేటలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఆయా గ్రామాల్లో జరిగిన సభల్లో మాట్లాడారు. ఈనెల చివరిలోపు అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తామని అన్నారు. రెండో విడతలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని చెప్పారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, మద్దినేని స్వర్ణకుమారి, ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, బీరోలు సొసైటీ చైర్మన్ రామసహాయం నరేష్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు బోడ మంగీలాల్, అశోక్, మాజీ జడ్పీటీసీ బెల్లం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మసీదుల మరమ్మతులకు రూ.18లక్షలు మంజూరు

ఖమ్మం రూరల్, మే 12: మసీదుల అభివృద్ధి, మరమ్మతులకు ప్రభుత్వం నిధులు మంజూరి చేసినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మంత్రి ఖమ్మం శ్రీశ్రీ సర్కిల్‌లోని మంత్రి నివాసంలో రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల 18 మసీదుల నిర్మాణాలకు గాను, ఒక్కో మసీదుకు రూ.లక్ష చొప్పున 18లక్షల విలువైన చెక్కులను కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌తో కలిసి అందజేశారు. కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ అధికారి పురేందర్, కార్యాలయం సిబ్బంది, మసీదుల బాధ్యులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పెనుబల్లి మే 12: కల్లూరు మండలంలోని చంద్రుపట్ల ఫీడర్‌లో మరమ్మతుల నిమిత్తం మంగళవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మండలంలోని చంద్రుపట్ల, రఘున్నబంజారా గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని విద్యుత్ అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ఆయిల్‌పాం సాగుకు రాయితీలు

మధిర, మే12: ఆయిల్‌ఫాం సాగుకు ప్రభుత్వం రాయితీలు ఇస్తుందని మధిర ఆయిల్‌పాం ఫీల్డ్‌ఆఫీసర్ బంధం వెన్నెల సోమవారం ఒక ప్రటకనలో తెలిపారు. ఆయిల్‌పాం సాగు చేసే రైతులకు ఎకరాకు మొక్కలపై రూ.11,600, డ్రిప్ ఏర్పాటు కోసం రూ.21,200, సాగు నిర్వహణ కోసం రూ.16,800 రాయితీ అందించడం జరుగుతుందన్నారు. ఆయిల్‌పాం సాగులో ఎకరానికి రూ.లక్షకు పైగా, ఇతర పంటల ద్వారా ఎకరానికి రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు నికర ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఒకసారి నాటిన తర్వాత నాలుగో సంవత్సరం నుంచి కాపు వస్తుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 6304355578 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

నిత్యావసర వస్తువుల పంపిణీ

వైరాటౌన్, మే 12: మండలంలోని గొల్లెనపాడు గ్రామంలో సన్‌రైజ్ అభ్యుదయ సేవా సమితి వైరా వారి ఆధ్వర్యంలో వృద్ధులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. తల్లాడ ఎంపీడీవో ఏనుగు సురేశ్‌బాబు మాట్లాడుతూ.. సంస్థ వారు చేపట్టిన కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయ ని తెలిపారు. ఏనుగు సుమన్ బాబు, ఎంపి.దాస్, ఏను శివరాఘవ, షేక్ సుభాని, ఏనుగు కిరణ్‌బాబు, కిలారు శ్రీనివాసరావు, వెంపటి శ్రీనివాసరావు, ఉపేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి

ఎర్రుపాలెం, మే 12: రైలు నుంచి జారీపడి వ్యక్తి మృతిచెందిన సంఘటన సోమవారం చోటు చేసుకున్నది. ఎర్రుపాలెం– గంగినేని రైల్వేస్టేషన్ల మధ్య విజయవాడ వైపు వెళ్తున్న గుర్తుతెలియని రైలు నుంచి జారీపడి వ్యక్తి మృతిచెందినట్లు రైల్వే అధికారులు తెలిపారు. మృతుడు 5.5 అడుగుల ఎత్తు, కోల మొఖం, నల్లని వెంట్రుకలు కలిగి ఉన్నట్లు పేర్కొన్నారు. మృతుడి శరీరంపై నలుపు, తెలుపు గళ్ల నిండు చేతుల షర్టు, బ్లాక్ పాయింట్, బ్లాక్ బనీన్ ధరించి ఉన్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం తరలించారు. ఈ మేరకు ఖమ్మం రైల్వే ఇన్‌స్పెక్టర్ బీ.రాణాప్రతాప్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడి వివరాలు తెలిసిన వారు 8712658589, 9848114202 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

25, 26వ డివిజన్ ప్రజల ఆందోళన

రంగాచారి ఆస్పత్రి రోడ్ వద్ద ఆందోళన చేస్తున్న స్థానికులు

ఖమ్మం, మే 12 : ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో 25, 26వ డివిజన్ రహదారి మధ్యలో ఉన్న అండర్‌గ్రౌండ్ కాలువ డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సోమవారం రెండు డివిజన్ల ప్రజలు రంగాచారి హాస్పిటల్ రోడ్డుపైకి ఆందోళన చేశారు. చిన్నపాటి వర్షానికి కూడా షాపులు, ఇండ్లలోకి మోకాలోతు నీళ్లు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనేకమార్లు అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా ఫలితం లేదని వాపోయారు. పాత కాలువను మూసివేయడం వల్ల ఈ పరిస్థితి వచ్చిందని, అధికారులు స్పందించి వెంటనే పాత కాలువను తిరిగి తెరిపించాలని కోరారు. స్థానికుల ఆందోళనతో రోడ్డుపై ట్రాఫిక్ నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న వన్‌టౌన్ పోలీసులు వచ్చి ఆందోళనను విరమింపజేశారు. 25వ డివిజన్ కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ, వెంకట్ దంపతులు మున్సిపాలిటీ కార్యాలయానికి వెళ్లి అధికారులతో మాట్లాడి వినతిపత్రం అందజేశారు. అసిస్టెంట్ కమిషనర్‌ను కలిసి సమస్యను వివరించారు. వీలైనంత వరకు 25, 26వ డివిజన్ రహదారి మధ్యలో ఉన్న అండర్‌గ్రౌండ్ కాలువ డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని కోరారు.

20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

ఎర్రుపాలెం: వినతిపత్రం అందజేస్తున్న కార్మికసంఘం నాయకులు, ముదిగొండ: పోస్టర్ ఆవిష్కరిస్తున్న కార్మికులు

ఎర్రుపాలెం, మే 12: బీజేపీ నాయకత్వంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ నెల 20న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మికవర్గం ప్రజానీకం సిద్ధం కావాలని కార్మిక సంఘం నాయకులు మద్దాల ప్రభాకర్‌రావు పిలుపునిచ్చారు. జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు సీఐటీయూ ఎర్రుపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవో, ఎంపీవోలకు గ్రామపంచాయతీ వర్కర్లు సమ్మె నోటీసులు అందజేశారు. గ్రామపంచాయతీ వర్కర్లు మండల కార్యదర్శి గంతాల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రభాకర్‌రావు మాట్లాడుతూ బీజేపీ అధికారం చేపట్టాక కార్మిక హక్కులు కాలరాస్తూ వ్యవసాయ రంగాన్ని తీవ్రంగా దెబ్బతీస్తూ ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం మండల కార్యదర్శి నాగులవంచ వెంకటరామయ్య, ఆంగోతు వెంకటేశ్వరరావు, దుదిగం శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, రామకృష్ణ, మంగ్యా ప్రసాద్, ప్రశాంత్, రాజేశ్ పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

ముదిగొండ, మే 12: ఈ నెల 20న దేశ వ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మె పోస్టర్‌ను బిల్డింగ్ వర్కర్స్ జిల్లా అధ్యక్షుడు దొనోజు లక్ష్మయ్య సోమవారం ముదిగొండలో ఆవిష్కరించారు. ప్రభుత్వాలు తీసుకుంటున్న నిర్ణయాలతో కార్మికులు నష్ట పోతున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు, ఈశ్వరాచారి, వెంకటేశ్వర్లు, బ్రహ్మాచారి, రాజు తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి

బోనకల్లు, మే 12: భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూభారతి చట్టాన్ని అమలుల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సులో భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తహసీల్దార్ ఎ.పున్నంచందర్, ఆర్.రాంబాబు అన్నారు. సోమవారం బోనకల్లు మండలం లక్ష్మీపురం, రాయన్నపేట గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యలకు సంబంధించి రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభ్రదత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూభారతి చట్టాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు భూభారతిలో అవకాశం ఉందన్నారు. లక్ష్మీపురం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 89, రాయన్నపేట గ్రామ రెవెన్యూ సదస్సులో 100 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్ఐలు నవీన్, మైథిలి, అధికారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల నియామక తేదీలో ఉన్న గందరగోళాన్ని తొలగించాలి

మధిర, మే 12: మే 2024 డీఎస్సీ ఉపాధ్యాయుల ప్రథమ నియామక తేదీలో ఉన్న గందరగోళాన్ని తొలగించాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు అన్నారు. మధిరలోని యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2008 డీఎస్సీ ద్వారా కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా నియామకం పొందిన వారికి నాలుగు నెలలైనా వేతనాలు అందడం లేదని, ప్రభుత్వం వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న 5 డీఎస్సీలను విడుదల చేయాలని, ఈ కుబేర్‌లో ఉన్న పెండింగ్ బిల్లులన్నింటిని చెల్లించాలన్నారు. పాఠశాలలు తెరిచే నాటికి ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్స్, నోట్‌బుక్స్ అందించాలని కోరారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి షేక్ నాగుర్‌వలీ, ప్రాంతీయ కార్యాలయ కన్వీనర్ ఎ.వినోద్‌రావు, మధిర మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బండారు నాగరాజు, ఇర్రి వీరయ్య, ఉపాధ్యక్షుడు షేక్ ఇబ్రహీం, ఊట్ల శంకర్‌రావు పాల్గొన్నారు.

ఖానాపురంలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు'

వైరాటౌన్, మే 12: మండలంలోని ఖానాపురం గ్రామంలోని రైతువేదికలో 'రైతు ముంగింట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు రవికుమార్ బృందం, వ్యవసాయ ఉన్నతాధికారులు, వైరా డివిజన్ అధికారులు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. వ్యవసాయాన్ని ఆధునిక పద్ధతిలో అవలంభించడానికి కావాల్సిన పద్ధతులు, విత్తనాలు కొనేటప్పుడు ఏ రకమైన విత్తనాలు తీసుకోవాలి, ఎటువంటి ఎరువులు వాడాలి, పామాయిల్ సాగు ప్రాముఖ్యతను వివరించారు.

భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

మామిళ్లగూడెం, మే 12 : రెవెన్యూ సదస్సుల్లో ప్రజల నుంచి వచ్చిన భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం భూ భారతి చట్టంలో భాగంగా పైలెట్ మండలాల్లో జరుగుతున్న రెవెన్యూ సదస్సులపై కలెక్టర్లు, ఆర్డీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఖమ్మం కలెక్టరేట్ నుంచి కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ దరఖాస్తును తిరస్కరిస్తే దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలన్నారు. సానుకూలంగా ఉన్న దరఖాస్తు ఆమోదం భూ భారతి పోర్టల్ ద్వారా అందించాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ నేలకొండపల్లి మండలంలో 3,224 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో 1,726 సాదాబైనామా ఉన్నాయన్నారు. సమావేశంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఎస్‌డీసీ రాజేశ్వరి, ఏడీ సర్వే ల్యాండ్స్ శ్రీనివాసులు, నేలకొండపల్లి తహసీల్దార్ వెంకటేశ్వర్లు, డీటీ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి రిటర్నింగ్ వాల్ నిర్మాణం: మంత్రి

ఖమ్మం రూరల్, మే 12: మున్నేరు నది పరివాహక ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం రిటర్నింగ్ వాల్ నిర్మాణం చేపట్టిందని రెవెన్యూ, సమాచార, పౌరసంభందాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మున్నేరు రిటర్నింగ్ వాల్ నిర్మాణ పనులను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌తో కలిసి మంద్రి పరిశీలించారు. మంత్రి మాట్లాడుతూ గతేడాది సెప్టెంబర్ నెలలో వచ్చిన వరదల కారణంగా మున్నేటి పరివాహకంలో వేలాది కుటుబాలు ఇబ్బందులు పడ్డాయన్నారు. నదికి ఇరువైపుల 17కిలోమీటర్ల మేర రిటర్నింగ్ వాల్ నిర్మిస్తున్నామన్నారు. అనంతరం జలగంనగర్, నాయుడుపేట వద్ద తీగల వంతెన నిర్మాణ పనులను మంత్రి పరిశీలించి సూచనలు చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ ఎం వెంకటేశ్వర్లు, ఆర్అండ్‌బీ ఎస్ఈ యాకూబ్, ఆర్డీవో నర్సింహరావు, మిషన్ భగీరథ ఈఈ వాణిశ్రీ, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్‌కుమార్, తహసీల్దార్ పీ రాంప్రసాద్, ఎంపీడీవో ఎస్ కుమార్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అర్బన్‌పార్క్‌ను ప్రజలు ఉపయోగించుకోవాలి

సత్తుపల్లి, మే 12: ప్రజలు ఆహ్లాదం కోసం నీలాద్రి అర్బన్‌పార్క్‌ను ఉపయోగించుకోవాలని ఎంపీ రఘురాంరెడ్డి, ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. సోమవారం అర్బన్ పార్క్‌లో రూ.75 లక్షలతో నిర్మించిన బోటింగ్, లైబ్రరీ, ఆర్వోప్లాంట్ ప్రారంభించి యోగా షెడ్‌కు శంకుస్థాపన చేశారు. ఎంపీ మాట్లాడుతూ అర్బన్‌పార్క్‌ను ప్రభుత్వం మరింత అభివృద్ధి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు భీమానాయక్, జిల్లా అటవీశాఖ అధికారి సిద్దార్థ్‌విక్రమ్‌సింగ్, అటవీ డివిజనల్ అధికారి మంజుల